# గహనా కర్మణో గతిః

సూట్‌కేసూ, బెడ్డింగూ కూలివాడి చేత పట్టించుకొని లక్ష్మణరావు ప్లాటు ఫారంమీదికి వచ్చాడు. భోగట్టా చెయ్యగా జనతా బండి రెండుగంటలు లేటని తెలిసింది. ఈ రెండు గంటలకాలంలో నాలుగుమైళ్ల దూరంలో ఉన్న తన యింటికి వెళ్ళి రావడానికి వీలులేదు. ఇంతసేపూ ప్లాటుఫారం మీదేపడి ఉండాలి గదా అని లక్ష్మణరావు విసుక్కుంటూ, జాగాకోసం వెతకడం ప్రారంభించాడు. స్టేషను వరండాలో ఉన్న బెంచీలలో ఖాళీలేదు. వెయిటింగురూములిదివరకే నరులతోనూ, నలులతోనూ భర్తీ అయిపోయాయి. పాటుఫారంమీది సిమెంటు బెంచీలన్నీ సామానుతోనూ, జనంతోనూ కిటకిటలాడుతున్నాయి. అలా అలాగు పాటుఫారం చివరివరకూ నడిచి, అక్కడ కొన్ని ప్యాకేజి పెట్టెలుంటే, అక్కడే సామాను పెట్టించి లక్ష్మణరావు ఒక పెట్టె మీద మఠం వేసుకొని కూర్చున్నాడు.

ఒక ఊహ ఒక్కరికే మాత్రమే తట్టి ఊరుకోదు. వయస్సు బాగా మళ్ళిన ఒక వ్యక్తి చేత్తో కాన్వాసుసంచీ పట్టుకొని జాగాకోసం వెతుకుతూ అక్కడికేవచ్చాడు. అతడు పట్టెంచలతో ధోవతి కట్టి వొంటినిండా వోణీ కప్పుకున్నాడు. వోణీకి పైని భుజంమీద అంగవస్త్రం మడత వేసుకున్నాడు. తలమీద గోష్పాదమంత మేరజుట్టు ముడివెయ్య నక్కర లేనంత కురచగా ఉంది. రూపంచూస్తే అతడో శాస్త్రులవారో అవధాన్లో అయిఉండాలి.

"మీరూ ఇక్కడే కూర్చున్నారూ!" అంటూ అతడు మరో పెట్టెమీద చతికిల పడ్డాడు.

"అవునండీ. ఎక్కడా కూచుందికి జాగా లేకపోతే ఇక్కడికి వచ్చేశాను. బండిరెండు గంటలు లేటట - నమస్కారం శాస్త్రిగారూ," అంటూ లక్ష్మణరావు అతడికి నమస్కరించాడు.

"అయ్యా, అయ్యా-దీర్ఘాయుష్మాన్ భవ!- అవధాన్లనండి, సుబ్బావధాన్లని పిలిస్తే చాలు, ఏమిటో-మావాళ్ళు 'వెంకటసుబ్రహ్మణ్యావధాను' అంటూ నామకరణం చేశారుగాని, నోరు తిరగక అందరూ సుబ్బన్నా. సుబ్బావధాన్లు అనే పిలిచేస్తారు. మీరూ అలాగే పిలవండి."

లక్ష్మణరావు నవ్వాడు. "దీనికి పూర్తిగా విరుద్ధమండీ అవధాన్లుగారూ, నా పేరుసంగతి. మా తాతపేరు లచ్చన్న. స్కూలు ఫైనలు ప్యాసయేవరకూ నా పేరూ లచ్చన్నే. మా తాత పేరే నాకూ పెట్టారు మరి. ఇంటరు చదువుతున్నప్పుడు - చెప్పొద్దూ- 'లచ్చన్న' పేరు చప్పగా వినిపించింది సుమండీ. నేనే 'లచ్చారావు' అని పేరు మార్చుకున్నాను. బి. ఏ. ప్యాసై 'లా' చదువుతున్నప్పుడుమాత్రం 'లచ్చారావు' అంటే ఏదో యాసగా చెవికి వినిపించింది. ఆపాళంగా క్లాసుమేట్సందరూ నన్ను 'లక్ష్మణరావు' అంటూ 'క్రిసెన్' చేశారు - అంటే పునర్నామకరణం చేశారన్నమాట. అప్పటినుంచీ నేను లక్ష్మణరావునే - మీదయవల్ల."

"ఈ పేర్లగమ్మత్తు చిత్రంగానే ఉంటుంది లెండి. రెండుగంటలకాలం ఎలా కూచోవాలో అని భయంగా ఉందండీ లక్ష్మణరావుగారూ. మీ రెందాకా ప్రయాణం?

**మండపాక రాజేశ్వరశాస్త్రి**

"రాజమండ్రీ వెళ్లాలండీ. మీరో?"

"నేను పెద్దాపురం వెళతాను - అంటే సామర్లకోటలో దిగాలన్నమాట. అక్కడ -"

"సరేలెండి అవధాన్లుగారూ. ఇద్దరం ఒక పెట్టెలో నేకూచుందాం. చూశారా, వెధవది, రాజమండ్రీ చేరేసరికి ఎంతరాత్రైపోతుందో యేడుపో. కర్మవైచిత్ర్య మెలా ఉందో చిత్తగించారా? బండి లేటవుతుందని ఇంటి దగ్గిర ముందే తెలిస్తే ఈపూట బయలుదేరకే పోదును. బంగారాగు రేపు ఫోంచేసి మెయిలులో బయలేరితే నాకన్నివిధాలా ఎంతో బావుండిపోవును."

"అదేనండీ లక్ష్మణరావుగారూ. జీవిత రహస్యమంతా ఆ 'ముందే తెలియకపోవడం' లోనే ఉంది. అందుచేతే శ్రీకృష్ణభగవాను 'గహనా కర్మణోగతిః' అని నొక్కి వక్కాణించారు. చూడండీ, మనం తెలిసో తెలియకో, ఆలోచించో ఆలోచించకో, ఏ ఆవేశంలోనో, ఏ పరిస్థితుల ప్రోద్బలంవల్లో, ఎలాంటి తాత్కాలిక ప్రయోజనాలు చూసుకొనో విధివశంగా ఒకపని చేసేస్తాం. అదే కర్మ. ఆ 'కర్మ' చిత్రవిచిత్రంగా ఇతరకర్మలను—అలలలోంచి అలలు పుట్టినట్టు—పుట్టిస్తూ, అంటే ప్రేరేపిస్తూ మన మెన్నడూ ఊహించని విధంగా పరిణామం పొందుతుంది."

"నిజమే అవధాన్లుగారూ. ఈ రాజమండ్రీ ప్రయాణంకోసం నాకేసు లాయిదా వేయించేశాను.- కేసో క్లీడుర్నులెండి—కోర్టుకు వెలితే నాకో యాభై రూపాయిలేనా చేతిలో పడును."

"మాశారా మరి! అందుకే 'గహనా కర్మణోగతిః' అన్న భగవద్వాక్యం మీతో మనవి చేశాను. మీకోకథ చెపుతాను వినండి. కథలోని వ్యక్తులు నాకు దూరబంధువులే పేర్లుమాత్రం మార్చి చెపుతున్నాను. చాలా కాలంక్రిందట జరిగిన విషయాలు కాబట్టి ఇప్పుడు మనం చెప్పుకున్నా పరవాలేదు.

ఒక స్వాములవారు దేశాటనం చేస్తూ, గ్రామస్థుల కోరికపైని ఒక అగ్రహారంలోకి వేంచేశారు. ఆ అగ్రహారంలో వున్న బ్రాహ్మణులందరూ స్వామిని శిరసావహించి దినాని కొకయింట భిక్ష చెప్పి యథాశక్తి స్వామికి పాదపూజలు చెల్లిస్తూ వచ్చారు. ఒకరోజున ఒక బ్రాహ్మణ గృహస్థింట్లో స్వాములవారి భిక్ష. అర్పిత పూర్తయిందో లేదో స్వాములారికి అకస్మాత్తుగా అతిసారం జబ్బు పట్టుకుంది. అది వెంటనే గ్రహణి కింద పరిణమించింది. స్వాములారు ఆ బ్రాహ్మణుడింటే ఉండిపోవలసి వచ్చింది. బ్రాహ్మణుడింకా యువకుడే. తనూ, భార్యా ఇద్దరే ఆ యింట్లో ఉంటున్నారు. అప్పటికింకా వారికి సంతానంలేదు. దంపతు లిరువురూ కక్కివంచనలేకుండా, స్వాములారి పరిచర్య చేశారు. యథాశక్తి డబ్బు ఖర్చుపెట్టి మంచి వైద్యుడిచేత మందిప్పించారు. గ్రహణి జబ్బు గ్రహణిజబ్బు. రోగికి పరిచర్య చేసేవారికి అసహ్యమే. అయినా బ్రాహ్మణ దంపతు లేమీ అసహ్యపడక స్వామికి సకలోపచారాలూ చేస్తూ, ఆయన కే లోటూ రాకుండా చూశారు. అతడి శరీరం తుడిచి శుచిగా ఉంచారు. కల్మషమైపోయిన బట్టలు ఉతికి ఆరవేశారు. జావ, మరుగు నీళ్ళు, మందువంటివి అతడికి కావలసిన వస్తువులన్నీ సకాలంలో అందించారు. స్వామి ఎన్నిసార్లు మంచం దిగవలసివచ్చినా తామేమాత్రం విసుగుకోకుండా అతడి

# ★ గహనా కర్మణో గతిః ★

అవసరాలన్నీ తీర్చారు. ఆ హర్నిశలూ ఆ దంపతు లతడికి సేవ చేస్తు న్నారు. ఎంతచేసినా ఏమీ ప్రయోజనం లేకపోయింది. స్వాములారు మరి కోలుకో లేదు. అతిడి గ్రహణి జబ్బు రోజురోజూ ముదిరిపోయింది. ఇల్లంతా దుర్గంధం కొట్టింది. అయినా బ్రాహ్మణ దంపతులు స్వామి పరిచర్య విడవలేదు. స్వాములారికి తెలిసిపోయింది, తన అంత్యకాల మాసన్నమైందని. బ్రాహ్మణుడిని వెంకటావధానుని అందాం అతడిని స్వామి తన దగ్గిరికి పిలిచాడు.

"వెంకటావధానూ? నువ్వూ నీ భార్యా నాకోసం చాలా శ్రమపడు తున్నారా. అయితేనేం, నా ఆయుస్సు నేటితో పూర్తయిపోయింది. అంత్య ఘడియలు సమీపిస్తున్నాయి. నీతో ఒకవిషయం చెపుతున్నాను. అది రహస్యంగా ఉంచాలి సుమీ! నేను సన్యాసం పుచ్చుకొని ఇరవై ఏళ్లైంది. నా పూర్వాశ్రమం తాలూకు భార్య, ఇద్దరు పిల్లలూ ఉన్నారు. ఇదుగో, నేను పడుకున్నానే, ఈ బొంతలో మూడు వేల రూపాయిలనగదు, యాభై తులాల బంగారం రేకులూ ఇమిడికగా పర్చబడి ఉన్నాయి. నా పూర్వాశ్రమం భార్య, పిల్లలూ ఫలానా గ్రామంలో ఉన్నారు. నేను సిద్ధిపొందిన తరవాత బొంతలో దాచినధనం పైకితియ్యి. నాకింద అహర్నిశలు కష్టపడావు గనక నువ్వు వెయ్యి రూపాయిలు తీసుకో. మిగిలిన రెండు వేలూ, బంగారమూ నా కుటుంబానికి అందజెయ్యాలి. నీమీద నాకు పూర్తి నమ్మకం ఉంది—ఏం, నేను కోరినట్టు చేస్తావా వెంకటావధానూ?"

"అలాగే స్వామీ, తమ శెలవు ప్రకారం తప్పకుండా చేస్తాను" అంటూ వెంకటావధాన్లు మాట ఇచ్చాడు.

"అపనమ్మకం కాదు గాని, ప్రమాణం చెయ్యి" అని స్వాములారు కోరారు. అవధాన్లు నిష్పంకోచంగా ప్రమాణం చేసేశాడు.

మరికొ నసేపట్లోనే స్వాములారు నిశ్చింతగా కళ్ళు మూశారు.

స్వామి సిద్ధి పొందిన వార్త అగ్రహారీకు లందరికీ తెలిసింది. వాళ్ళందరూ చందాలు వేసుకొని స్వాములారి మృతదేహాన్ని మేళ తాళాలతో ఊరేగించి యథాశాస్త్రంగా సమాధి చేశారు.

ఇంతవరకూ కథ చెప్పి సుబ్బావధాన్లు ఆగిపోయాడు.

"ఆగిపోయారేం? కథ పూర్తికాలేదే!" అన్నాడు లక్ష్మణరావు.

"ఎలా కథపూర్తిచేస్తే బావుంటుందో మీరే చెప్పండి," అన్నాడు సుబ్బావధాన్లు.

లక్ష్మణరావన్నాడు: "ఇంతవరకూ కథ విన్న తరవాత నాకొంతో స్తున్న దంటే, ఒకటి — స్వాములవారి బొంతలో డబ్బుందా లేదా? రెండు — ఉంటే, వెంకటావధాను స్వామి కుటుంబానికి డబ్బు అందజేశాడా? అని"

"అది మీరే ఊహించి చెప్పండి చూద్దాం"

"నా మనసుకు తటుతున్న దేమంటే, నిజంగా బొంతలో డబ్బూ బంగారం ఉన్నాయి. వెంకటావధాన్లు మొదటినుంచీ చూపుతున్న ప్రపత్తినిబట్టి అతడు స్వాములారి ఆఖరి కోరిక మన్నించి డబ్బు, బంగారాలు వాపసు చేశాడనే అనుకుంటాను."

"మీరే కాదు, ఎవరేనా మీలాగే ఊహిస్తారు. అందుకే నే నన్నాను. 'గహనా కర్మణోగతిః' అని. జరిగినది మరోవిధంగా ఉంది. బొంతలో ఉన్న ధనం స్వాములారి కుటుంబానికి అందలేదు."

"అయ్యయ్యో! ఇరవైయేళ్లాయి కూడ చేసుకున్న భిక్షాటనం డబ్బులూ, పాద పూజలూ, గురుకట్నాలూ, శిష్య ప్రశిష్యుల వల్ల వచ్చిన వెండి బంగారాలూ, ఇతర్రా సంప్రాప్తమైన ధనం—ఇదంతా సర్వసంగ పరిత్యాగం చేసి ఆత్మపిండం వేసుకున్న ఒకానొక సన్యాసి తన పెళ్లాం పిల్లలకోసమూ కూడబెటడం! అతడు సన్యాసాశ్రమానికే కళంకం తెచ్చాడే! ఓవిధంగా చూస్తే ఆ సన్యాసి స్వార్థానికీ, మమకారానికీ తగిన ప్రతిక్రియే జరిగింది."

"చూశారామరి? ఇదో కర్మవైచిత్రి కాదా?"

"నిజంగా ఏమి జరిగిందో చెపుదురూ."

"వారం రోజులు సద్దుమణిగిన తర్వాత ఒకనాటి అర్ధరాత్రి వెంకటావధాన్లూ భార్యా కలిసి స్వాములారి బొంతకోసి లోపల దాచినధనమంతా పైకి తీశారు."

"స్వాములారు చెప్పినట్టుధనం, బంగారం అంతా అందులో ఉందా?"

"ఆహా, మూడు వేలు రొక్కం, యాభై తులాలు బంగారం అంతా ఉంది."

"ఇంత బరువూ ఆ ఒక్క సన్యాసి ఎలా మోసుకు తిరగగలిగాడయ్యా?"

"మీరూ మోసారు, ఇంతకంటె ఎక్కువే. డబ్బంటే ఎక్కడలేని సత్తువా వొస్తుంది."

"బాగా చెప్పారు! అయితే వెంకటావధాన్లు ధనమంతా ఏం చేశాడంటారు?"

సుబ్బావధాన్లు నవ్వాడు "అయ్యా, తళ తళ మెరుస్తూ బంగారం రేకులు కళ్ళపడుతూ ఉంటే, దమ్మిడీలాంటి ఇచ్చురూపాయిలు ఎదురుగుండా అవుపిస్తు ఉంటే వశిష్ఠుడంతటి వైరాగ్యవంతుడికే మనస్సులో ఇది పుడుతుందిగదా, పాపం బీదవాడు వెంకటావధానెంత? పెళ్ళాం కూడా పక్కనే ఉందాయె!"

"బ్రాహ్మడికి తనుచేసిన ప్రమాణమైనా జ్ఞాపకం లేదా?"

"లేకేం! మొదట స్వాములారిమాట చెల్లిస్తామనే అనుకున్నాడు. పెళ్ళాం ఒప్పలేదు. బంగారం ఉంచేసుకొని డబ్బు ఇచ్చేదామంది. ధనాన్ని చూస్తూ చూస్తూ ఉంటే ఇద్దరికి లోభం పుట్టేసింది. ఎవళ్ళకు ఏమీ ఇవ్వకుండా అంతా తామే అనుభవించ డానికి నిశ్చయించుకున్నారు. ఇద్దరూ కలిసి అంతధనము పెట్టో దాచి, పెరటిలో ధాన్యంలో పాతిపెట్టారు."

"ఈ సంగతి గ్రామంలో ఏమాత్రం పొక్కలేదన్నమాట,"

"లేదు. ఆరునెల్లు గుప్‌చుప్‌గా ఉన్నాడు. వెంకటావధాను. ఆ తరవాత చలచల్లగా ఇక్కడో మడిచెక్క, అక్కడో మెట్టముక్క చొప్పున క్రమక్రమంగా ఎంతో భూమి కొనేశాడు, తోటలు వేయించాడు. వడ్డీ వ్యాపారాలు చేసి వగదువృద్ధి చేసుకున్నాడు."


విషపు కోతగాయములు




జామ్-బక్ తో
త్వరితంగా మానును

కోతలు, పగుళ్లు, కీటక కాటులను, త్వరితంగా నివారించును . . . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను రూఢిగా మాన్పును . . . తల గజ్జిని నిర్మూలించును. ఏదారకైనను జామ్-బక్ వాడ వచ్చును. ఇది చర్మవాపులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, మూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

ఇది చర్మవ్యాధి నివారణకు చర్మసౌందర్యమునకు ఒక్కటే—జామ్-బక్, జిగటగా లేని ఔషధ క్రీమును వాడి చూడండి.

Zam-Buk



జామ్-బక
మూలికా బామ్
మరియు
ఔషధ క్రీమ్

ఇవి మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
టి.ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.
సోల్ ఏజెంటు : దాదా & కో, 86, నైనప్ప నాయక్ వీధి, మద్రాసు_8

"క్షేమ్! స్వాములాగారిచ్చ శ్రీమంతా కాపులనుకొట్టి గడలకు వేసి నట్లుంది. ఇక్కడితో కథకంచికి వెళ్ళి నట్లేనా!"

"కథేమో అయిపోయిందిగాని, కథమీద వ్యాఖ్యానం మాత్రం ఉండిపోయింది," అన్నాడు సుబ్బావధాన్లు.

లక్ష్మణరావన్నాడు: "ఒకటి మాత్రం వెంటనే తెలిసిపోయింది. స్వాములవారి మనకొరానికి మంచి పరాభవమే అయింది. మరి, వెంకటావధాన్లు స్వామిద్రోహం చేశాడుగదా, అతడు యథేచ్ఛగా ఐశ్వర్య మనుభవిస్తున్నాడే!"

"అలా అనకండి. వెంకటావధాన్లు ధనవంతుడైపోయాడు, నిజమే. కాని, అతడు స్వాములారి పరిచర్య చేసినప్పుడు నిస్వార్థంగానే చేశాడు. అందుచేత ఐశ్వర్యం వచ్చింది."

"మరి అతడి దురాశమాటేమిటి?"

"పాపం, వెంకటావధాన్లు ఇంత ఆస్తి చేశాడుగాని, సంతానం లేదు. దీనికితోడు పరమలోభిత్వం పట్టుకుంది. ఇల్లు విశాలం చేయించుకోలేదు. ఎన్ని ధాన్యం పండినా, ఎన్ని అపరాలు ఇంటికివచ్చినా కందిపొడో తెలకపిండిపొడో, గోంగూరపచ్చడో చింతకాయ పచ్చడో ఏదోఒక్క ఆధరువుతోనే భోజనం పూర్తిచేసేవాడు. పెరుగంతా అమ్మివేసి పలచని మజ్జిగ తేటతోనే భుజించేవాడు. నూనె చేతిమీద వేసుకొని నెయ్యి అమ్ముకొనేవాడు. ఎన్ని మామిడిపళ్లు పండినా ఆయింట్లో వైశాఖపూజలేదు. ఆయింట్లో అతిథీ, అభ్యాగతికీ చోటేలేదు."

"అతడికి ఐశ్వర్యముందిగాని, దాన్ని అనుభవించే యోగంమాత్రం లేదందురూ. క్షేమ్. ఇది మీరంటున్న కర్మసిద్ధాంతానికి సరిపోయిందండోయ్!"

"అదలాఉంచండి," అన్నాడు సుబ్బావధాన్లు. "ఇతడి ఆస్తిమాసి ఒకజ్ఞాతి ఇతడిని బలవంతంచేసి తనకొడుకును దత్తతఇచ్చాడు. పుత్రాణి వెంకట్రామావధాని పిలుద్దాం. వెంకట్రాముడికి సకాలంలోనే పెళ్లైంది. భార్య కాపురానికి వచ్చింది."

"పోనీ, ఇదీ ఒకందుకు మంచిదేఅయింది లెండి—ఆస్తంతా నిష్ప్రయోజనంగా పోకుండా—"

"ఏం మంచిపోనితురూ. ఈ దత్తతనుంచి వెంకటావధానుకూ పెళ్లానికీ యావజ్జీవం మరి పడలేదు. తన తమ్ముడికొడుకును దత్తత చేసుకుంటే ఆస్తంతా తన పుట్టింటివాళ్ళకే దక్కుతుందన్నఆశ ఆమెకుండేది. అలా భర్త చెయ్యకపోగానే, చచ్చేదాకా అతడితో విరోధం పెట్టుకుంది. ఆమె బతికి ఉన్నన్నాళ్ళూ దత్తకొడుకుతోనూ విరోధంగానే ఉండేది. పోనీ--కథకువత్తాం. కొన్నికాలములదాకా ఇంగీషుకూడా చదివాడు వెంకట్రాముడు."

"ఇక్కడితో రెండో తరం వాళ్ళకే నా స్వామిద్రోహంపీడ వదిలిపోయిందనుకుంటాను" అన్నాడు లక్ష్మణరావు.

"ఏమో! అదీ మీరే చెపుదురుగాని, వినండి. వెంకట్రాముడికి ప్రథమ సంతానం ఒక కుమారుడు. ఆ రోజులలోనే వెంకట్రాముడికి కడుపులో ఒకవిధమైన నొప్పి లేచింది. ఎంత డబ్బో ఖర్చుచేసి ఎందరెందరు వైద్యుల దగ్గరో మందు తిన్నాడు. రుగ్మత తగ్గింది పొందుతూ తిరిగి హెచ్చుతూ ఉందిగాని పూర్తిగా పోలేదు. వెంకట్రాముడి భోజనం పూర్తిగా పడిపోయింది. గంపలతో కూరలు ఇంటికి వస్తాయి. అధమం యిరవై సేర్ల పాలేనా అవుతాయి. కుండలనిండా నెయ్యి ఇంట్లో నిలవుంటుంది. ధాన్యంవగైరా దినుసులు సరేసరి. మామిడికాయలూ పళ్ళూ గరికె పోగులతో ఇంటికి వస్తాయి. అయితే నేం, ఇవన్నీ వెంకట్రాముడికి కళ్ళచేతుకేగాని కడుపుకు పడవు."

"అహా! ఒకడు స్వామిద్రోహంచేసే వాని అనుభవం వాడితోనే అంతం కాదుగదా!"

"ఇందాకా మీ రడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతున్నారు. వెంకటావధాన్లు చేసిన పాపానికి అతడి కొడుకూ కష్టం అనుభవిస్తున్నాడు."

"అవునవును. పాపఫలాన్ని తనూ తింటున్నాడు మరి. దీనినే ఇంగ్లీషులో అంటారు 'ది సిన్స్ ఆఫ్ ది ఫాదర్స్ ఆర్ విజిటెడ్ అపాన్ ది సన్స్' అని—అంటే, తల్లిదండ్రులు చేసిన పాపాలు పిల్లలనూ బాధిస్తాయి—అదుగో, ఇంటి చప్పుడు వినబడుతూంది, ఇక లేదాం. మీ కథతో రెండు గంటలకాలమూ ఇట్టే అయిపోయింది." ★





ఇప్పుడు! పామొలివ్-
మీ సౌందర్య పోషణ కొరకు
భారతదేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములతో తయారైనది

ఈ రోజునుంచే ఈ ఒకదానిలో, రెండు ఇమిడివున్న దానితో సౌందర్య పోషణకుపక్రమించండి!

1. పామొలివ్ యొక్క మిగడవంటి సమృద్ధియగు నురుగుతో శరీరమును శుభ్రపరచండి. అదిదేహ మందలి మలినమును పోగొట్టి మీ చర్మ సౌందర్యమును కాపాడును.

2. సౌందర్యమును పెంపొందించే శుద్ధమైన సుగంధిత తైలములుగల పామొలివ్ సబ్బునువాడి మీ చర్మమును మృదువుగా, లేతగా మరియు యౌవనవంతముగా ఉంచుకోండి.




పామొలివ్
సౌందర్యమునిచ్చు సబ్బు

క్రొత్తది! దివి తాజాయైన పూల సువాసన చాల సేపు ఉంటుంది.

PSO/G/13 R